తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

2 ఫిబ్రవరి 2025

సంపుటి : 222

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,తరంగాలు

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి ఆధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల -మిగతా 3 లో




# రూ.50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

## దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,తరంగాలు

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక -మిగతా 3 లో



## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,

బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, -మిగతా 3 లో



## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎన్‌డిఏ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది -మిగతా 3 లో

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. -మిగతా 3 లో




## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్,

తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. -మిగతా 3 లో



## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

- బీజెపీకి అవకాశం ఇస్తే అందలం ఎక్కిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ,

దేశ రాజధాని నగరం దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో దిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్‌లో -మిగతా 3 లో

## బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్



హైదరాబాద్,తరంగాలు

జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి -మిగతా 3 లో



## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోల హతం

రాయపూర్,

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు -మిగతా 3 లో

# మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు

## త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్ తరంగాలు

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవీయా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి డయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

## -4న రథసప్తమి వేడుకలు
## -4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు



తిరుమల, తరంగాలు

తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చుడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం



వికారాబాద్, తరంగాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

## -భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్



న్యూఢిల్లీ,తరంగాలు

ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

## -దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
## -ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
## -నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం
## - మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, తరంగాలు

దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# వైద్య విద్యార్థులకు శుభవార్త

## -ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
## -రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ



న్యూఢిల్లీ,తరంగాలు

: వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

## రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం



హైదరాబాద్,తరంగాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

(మొదటి తరువాయి)

బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి తరువాయి)

అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.


## బిజెపితో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి తరువాయి)

పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు.

## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

(మొదటి తరువాయి)



జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి ఢిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా ఢిల్లీని తీర్చిదిద్దుతాం‘ అన్నారు. ‘ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. ఢిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు.. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. ఢిల్లీ ప్రజల డబ్బుతో రూ.కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు.. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే.. ఢిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

(మొదటి తరువాయి)

ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

(మొదటి తరువాయి)

ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ ’ఎక్స్’ వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

(మొదటి తరువాయి)

తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు‘ అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

(మొదటి తరువాయి)

నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# కార్మికులు ఐక్యంగా విధులు నిర్వర్తించాలి

**-సింగరేణి కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తరంగాలు):** ప్రతీకార్మి కుడు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సింగరేణి డివైజియం కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తిలోని సివిక్ విభాగంలో కాంటాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సాంబయ్య అనే కార్మికుడి పదవి విరమణ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో శనివారం సింగరేణి సివిల్ విభాగం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ డివైజియం సివిల్ రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ సాంబయ్య 20 సంవత్సరాల కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని అందరితో కలిసిమెలిసి పని చేశాడని తోటి కార్మికులతో అధికారులతో గౌరవంగా ఉన్నాడని కొనియాడారు. సాంబయ్య లాగా ప్రతీ కార్మికుడు కూడా క్రమశిక్షణ నిబద్ధతతో తమకు అప్పగించిన విధులను చేయడమే సాంబయ్యకు ఇస్తున్న పదవీ విరమణ కానుకగా భావించాలన్నారు.ఏకార్మికుడికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన తన దృష్టికి తేవాలని ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో అండగా ఉంటానని కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా అని పేర్కొన్నారు. కార్మికులు కూడా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రమాదాలు జరగకుండా తమకు కేటాయించిన పలను నిర్వహించాలని అన్నారు. కాంట్రాక్టర్లు విధిగా ఏడో తారీఖు లోపు ప్రతి కార్మికుడికి వేతనాలు చెల్లించాలని కార్మికులకు అన్ని రక్షణ సదుపాయాలు కల్పించాలన్నారు. ఇలా సింగరేణి ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికుల్ని పదవి విరమణ సందర్భంగా సన్మానించుకోవడం మంచి పరిణామం అని సింగరేణిలో ఇప్పటివరకు ఇలా ఎక్కడ సింగరేణి ఆధ్వర్యంలో సన్మానించుకోవడం జరగలేదని దీనిని కొనసాగించాలని ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని డీజీఎం సివిల్ పి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు సాంబశివరావు(జెటిఓ)ఎస్కే కాజా కాంట్రాక్టర్లు శ్రీనివాస్ రమేష్ కాంట్రాక్ట్ సూపర్వైజర్లు బంగారి లక్ష్మణ్ ఎస్కే గౌస్ పాషా ఐ ఎఫ్ టి యు నాయకులు ఎన్.సంజీవ్ నాగలక్ష్మి సంధ్య కళ్యాణి కృష్ణ నరసింహ భగవాన్ రామకృష్ణ పోశం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

**-రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి రవాణా జరగాలి**

**- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**- నాణ్యత రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి**

**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తరంగాలు):** పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని అన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్)రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# మేకల-గొర్రెల కేసును చేదించిన ఆత్మకూరు(ఎం) పోలీసులు





**ఆత్మకూరు ఫిబ్రవరి 1(తరంగాలు):** ఎస్సై ఎస్ కృష్ణయ్యని అభినందించిన ఏసీపీ పటోళ్ళ మదుసుధన్ రెడ్డి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్లో ఏసీపీ పటోళ్ళ మదుసుధన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ సూర్యపేట సైబరాబాద్ జిల్లాలలోని వివిధ గ్రామాల నుంచి మేకలను గొర్రెలను దొంగిలించే ముటాను ఆత్మకూరు(ఎం)ఎస్సై ఎస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసుల బృందం గుర్తించారు. వివరాలలోకి వెళ్ళితే మండల పరిధిలోని ఖప్రాయపల్లి గ్రామం సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మారుతి సుజీకీ, బాలెనో కార్లను వాహనాల తనిఖీల్లో భాగంగా ఈ వాహనాలను తనిఖీ చేయాగా గొర్రెలు మేకలను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద ఉన్న మోబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులను అధుపులోకి తీసుకున్నారు. వీరిపై ఐదు జిల్లాలలో దొంగతనం కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితులు దొంగతనానికి వాడిన వాహనాలు స్విఫ్ట్ ఏపీ-09-బిక్యూ-3128,బాలేనో టీఎస్-08-జిపీ-2198,పల్సర్ బైక్ ఏపీ-39-ఎల్ ఎల్-1211 వాహనాలను స్వాదినంచేసుకున్నారు. నిందితుల





వివరాలు సంపంగి వెంకటేష్ ఇబ్రాహింపేట్ అనుముల(హాలియా)మండలం, రావుల శివా మదినాగూడ మియాపూర్, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గూడపూర్ గ్రామం మునుగోడు మండలం, అమ్ములూరి విజయ్ ప్రసాద్ దైద గ్రామం పల్నాడు జిల్లా, సంపంగి వెంకన్న ఇబ్రాహింపేట్ అనుముల (హాలీయా)మండలం, పరారిలో ఉన్న నిందితులు సంపంగి శారదా భర్త వెంకన్న ,కనుకుల నందిని భర్త బాలరాజు అని తెలిపారు. రికవరీ చేయబడిన 46వేల రూపాయల నగదు దొంగతనం చేయడానికి వాడిన వాహనాలు బాలేనో, స్విఫ్ట్, పల్సర్ బైక్ పోలీసు స్టేషన్ కి తరలించారు. పరారిలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కోనసాగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరింస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గొర్రెల మేకల దొంగలను పట్టుకున్న ఎస్సై ఎస్ కృష్ణయ్యతో పాటు పోలీసుల బృందాన్ని ఏసీపీ పటోళ్ళ మదుసుధన్ రెడ్డి అభినందించారు. అనంతరం సమయానుకూలంగా స్పందించినందుకు అభినందింస్తూ పోలీసులకు రివార్డు అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కృష్ణయ్య, హెడ్కానిస్టేబుల్స్ యాకుబ్ ఖాన్, మల్లయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులు, తల్లిదండ్రులు మూలమన్న ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1(తరంగాలు):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎస్.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన "శ్రీ వేదంతా పబ్లిక్ స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శ్రీధర్ , ఆర్.కె.సింగ్ , సురేష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అంతేకాక విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ తక్షణ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేతాసింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిటి పిచ్చిరెడ్డి మృతదేహానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెసు నాయకులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం కొరటికల్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పెద్దిటి పిచ్చిరెడ్డి మృతి చెందినాడు.మృతుడి మృతదేహానికి కోరటీకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నర్సిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కట్టె కోల హనుమంత్ గౌడ్, మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, కందటి దశరథ రెడ్డి, కందటి అనంతరెడ్డి, శ్రీరాముల భవనా ఋషి, గౌడిశాల నారాయణ, చిర బోయిన స్వామి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, మోదుగుంట మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ఖండించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడితే,బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా అబద్ధపు ప్రచారాల మీద ద్రుష్టి పెడుతున్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎమ్మెల్యే ప్రతి పథకాల అమలు కోసం కృషి చేస్తుంటే సోషల్ మీడియా వేదికను బిఆరేఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో ఉన్నారని మండిపడ్డరు. ఇలాంటి పనులు చేస్తున్నారనే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చేబెట్టారని.ఇక మీద ఇలాంటి చిల్లర మల్లారా పనులు మానకపోతే మరోసారి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## మృతురాలు భాషబోయిన నరసమ్మ కుటుంబ సభ్యులకు 5000/-ల ఆర్థిక సహాయం

**-అందించిన కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లాఫిబ్రవరి 01(తరంగాలు):** ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భాష బోయిన నరసమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000/-ల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ జిల్లా నాయకులు ఉప్పల నరసింహ కూరెల్ల రమేష్ మండల విభజన విభాగం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్ విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ సాంస్కృతి కార్యక్రమం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ మండల నాయకులు భాష బోయిన యాద మల్లయ్య ఐలయ్య గ్రామ నాయకులు భాష బోయిన శంకరయ్య కన్నెబోయిన శంకరయ్య హనుమంతుల కుమార్ రమేష్ నిమ్మల రవి ఉప్పల మహేష్ బెజ్జంకి బ్రహ్మచారి భాష బోయిన చంద్రయ్య జన్నయ్య యాదగిరి ఐలయ్య మత్స్యగిరి బోయిని మచ్చ గిరి భాష పోయినా ఎల్లయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో దద్దరిల్లిన లక్ష డప్పులు వేల గొంతులు సన్నాహక సదస్సు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):** ఫిభ్రవరి 7 న చలో హైదరాబాద్ లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన జయప్రదం చేయాలనే పిలుపుతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల జిల్లా ప్రదర్శన - సన్నాహాక సదస్సు దద్దరిల్లింది.ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైన లక్ష డప్పులు వేల గొంతుల సన్నహాక ప్రదర్శన సదస్సుకు భారీగా తరలి వచ్చిన మాదిగలు, సబ్బండవర్గాల పెద్దలు.హాజరైన వారందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ.

## మృతుడు శుంకిశాల పరమేశం కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందచేసిన తుమ్మల నరసయ్య సేవా సమితి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిశాల పరమేశం మరణించారు. వారి కుటుంబానికి తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు నర్సయ్యగూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్,వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల సంతోష్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ, మచ్చగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడితల లక్ష్మయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య, హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం, యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి నాగరాజు, వెలిమినేటి సంతోష్ ,బత్తిని వెంకటేశం, కొయ్యగురి మధు, మీసాల మత్స్యగిరి, మీరే మహేష్, తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల



**తొర్రూర్ ఫిబ్రవరి 01 తరంగాలు న్యూస్** లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరణ చేయడమైనది ఈ సందర్భంగా దళితరత్న గుండాల నరసయ్య,పాటమ్మ రాంబాబు,సోమవరపు ఐలయ్య,మంగళపల్లి రామచంద్రయ్య సంయుక్తంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 తారీఖున జరిగే లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమాన్ని తెలంగాణలో ఉండబడిన సబ్బండ వర్గాల మద్దతును కూడగట్టుకొని ఎమ్మార్పీఎస్ మరో ధర్మ పోరాటాన్ని కొనసాగిస్తుంది ఈ ధర్మపోరాటం గెలవడం కొరకు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు ఈ అంతిమ పోరాటంలో పాలుపంచుకొని మన ఆశయం లక్ష్యం అయినా ఏబిసిడి వర్గీకరణ సాధించడం కొరకు డప్పును సంకనేసుకొని హైదరాబాద్ కు తరలాలని కోరారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సమ్మతి చూపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పటికీ కొంతమంది స్వార్థపరుల ప్రయోజనాల కొరకు ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్నారు వారికి తగిన బుద్ధి చెప్పడం కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కొరకు భూమి ఆకాశం దద్దరిల్లేలా హైదరాబాద్ నగరాన నడిబొడ్డున దండోరా శక్తిని చూపించి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను రావలసిందిగా ఆహ్వానిస్తున్నాము ఇంకా ఈ కార్యక్రమంలో నకిరా కంటి కొమురయ్య కుంట కొమ్ము బిక్షపతి మాదిగ రాయిశెట్టి ఉపేందర్ మాది గ వేల్పుల వెంకన్న మాదిగ రాయిశెట్టి వెంకన్న మాదిగ డాక్టర్ ధర్మారం నాగయ్య మాదిగ సురేందర్ మాదిగ ఈనపల్లి శీను మాదిగ బంధు నారాయణ తలారి అశోక్ మంగళపల్లి సుధాకర్ పళ్ళ నాగరాజు మహంకాళి మల్లేష్ మాదిగ గణపురం అనిల్ గద్దల శ్రీకాంత్ ధర్మారం సుధాకర్ ఈదురు యాకయ్య మాదిగ పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల పోస్టర్ ఆవిష్కరణ



**వర్ధన్నపేట ప్రతినిధి ఫిబ్రవరి 01,(తరంగాలు ):** మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాల్ పోస్టర్ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయగా దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీ ల వర్గీకరణ ఈ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరగబోయే లక్షలాది డప్పు లు వేలాది గొంతుల కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాదిగ మాదిగ ఉప కులాలు, ఎస్సీ ల వర్గీకరణను సమర్థించే ప్రజాస్వామిక వాదులు అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే దేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోని అమలు చేస్తామని హామీ ఇచ్చి కొంతమంది మాల స్వార్థపర ఎమ్మెల్యేలకు తాలొగ్గి వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టి ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వర్గీకరణ సమస్యను ఈనెల ఏడు తేదీ లోపే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగోలి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులుజిల్లా ధర్మయ్య మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరుపట్ల అంజన్న మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షుడు బిర్రు బిక్షపతి మాదిగ, ఎం.ఎస్.పి వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధిజనగామ చంద్రమౌళి మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట నాయకులుతుమ్మల కుమార్ మాదిగ,చెన్న రాజు మాదిగ,జోగుల భాస్కర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలను విస్మరించిన కేంద్ర బడ్జెట్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ భారత పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పేద సామాన్య ప్రజానీకాన్ని విస్మరించినది. దేశంలో మెజారిటీ ప్రజానీకం కార్మికులు రైతులు నిరుద్యోగులు విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన కీలకమైన విషయాలను విస్మరించి ఎగువ మధ్యతరగతి ప్రజానీకం,ఉద్యోగులపై మోసపూరిత వరాలు ప్రకటించారు. దేశ ప్రజానీకానికి అవసరమవు వస్తూ ఉత్పత్తిలో కీలక రంగం గా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయటం చేయలేదు. ఉపాధి భద్రత ఊసే లేదు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఢిల్లీలో రైతాంగ ఉద్యమం సందర్భంలో దేశ ప్రధాని ఇచ్చిన రాతపూర్వక హామీ అమలు ప్రస్తావన లేదు. నేడు రైతాంగం ఆ చట్టం కై పోరాడుతుంటే కనీస స్పందన కేంద్ర ప్రభుత్వానికి లేదనేది ఈ బడ్జెట్లో మరోసారి నిరూపితమైంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీకి అనుగుణంగా తగిన బడ్జెట్ కేటాయింపులు లేవు. నూతన ఉద్యోగాల కల్పనకై విధివిధానాలు లేవు. మౌలిక రంగాల అభివృద్ధి కోసం ప్రభుత్వమే తీసుకునే నిర్దిష్ట చర్యల ప్రతిపాదన ఏది కనిపించలేదు. ప్రభుత్వ రంగాల పరిశ్రమలు వాటిని బలోపేతం చేయడానికి తీసుకునే నిర్దిష్ట చర్యలు అందుకు తగిన నిధుల కేటాయింపు లేదంటే కార్పొరేట్ కంపెనీల కోసం దేశ సర్వసంపదలను దోచిపెట్టె కనిపించని వ్యూహం ఇందులో దాగి ఉంది. సామాన్య ప్రజానీకానికి అవసరమయ్యే విద్య వైద్యం తదితర రంగాలను విస్మరించారు. ఉత్పాదకరంగాలను ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తూ అనుత్పాదకరంగాల పట్ల ప్రణాళిక లేని కేటాయింపులు నిరుపయోగం. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలు ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఆయిల్ ఉత్పత్తులు ధరల తగ్గింపుకు నిర్దిష్టమైన దృష్టి లోపం గా ఉంది. జీఎస్టీ పేరుతో వేస్తున్న పన్ను పోటు కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉంది. కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలలో 100% ప్రైవేటు ప్రత్యక్ష పెట్టుబడులు రాజ్యాంగ వ్యతిరేకం. దేశ ప్రజల సార్వభౌమాధికారాన్ని భౌహుజాతి కంపెనీలకు తాకట్టు పెట్టేదిగా ఉంది. కేంద్ర బడ్జెట్లో సామాన్య పేద వర్గాల కష్టాలను విస్మరించిన తీరుకు నిరసనగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యక్ష ఆందోళనలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ప్రజలకు పిలుపునిస్తుంది..

# ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





**-శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..**

**-ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి..**

**-ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ..**

**-ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ...**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ ,పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ ,మెదక్, నిజామాబాద్ ,జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# మిర్యాలగూడ 1వ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బంటు గిరి







**-బంటు దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

**మిర్యాలగూడ ఆర్సి, 01ఫిబ్రవరి,తరంగాలు:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడిగా బంటుగిరి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజు బంధువులు మరియు బిసి సంఘం నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో బంటుగిరిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలంతా రాజ్యాధికార దిశగా పయనించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు,బంటు లక్ష్మీనారాయణ, లింగంపల్లి చిరంజీవి,బంటు సైదులు, కోల వెంకన్న,బంటు వెంకన్న,దాసరాజ్ జయరాజ్, నక్క బిక్షం,బంటు చిన్న కట్ల లక్షణ్ బాబు,నక్క వెంకన్న,నక్క శంకర్,బంటు పృధ్వి,నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో ఎన్ఓపిఏ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**కేసముద్రం, ఫిబ్రవరి 1, (తరంగాలు)**

నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్( ఎన్ఓపిఏ )-2025క్యాలెండర్ ను కేసముద్రం మండల నాయి బ్రాహ్మణసేవా సంఘ అధ్యక్షులు లింగాల నేతాజీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లింగాల నేతాజీ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా కూడా ఐకమత్యంగా ఉండి కుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉండాలని 55 సంవత్సరాలు దాటినటువంటి నాయి బ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం,మరియు ఇందిరమ్మండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల రమేష్, మండల బాధ్యులు సింగారపు సురేందర్, జంపాల అంజయ్య,జంపాల రామ్మూర్తి, జంపాల లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య,లింగాల సుదర్శన్, జంపాల విక్రం,నాగవల్లి రఘు,లింగాల యాకన్న,లింగాల రమేష్, లింగాల రాజు,కొత్తపల్లి ప్రవీణ్,జంపాల రాము, ఆదర్శ,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనత టీవీ క్యాలెండర్ ని ఆవిష్కరించిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఉమర్ వాసిక్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శనివారం రోజున జనతా టీవీ క్యాలెండర్ ను భారత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ ఉమర్ వాసిక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ వాసిక్ మాట్లాడుతూ జనత టీవీ యాజమాన్యానికి , అందులో పని చేస్తున్న పాత్రికేయ బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈనెల 2 వ తేదీ ఆదివారం రోజున మా భారత్ హాస్పిటల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని జనత టీవీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా పట్టణ , పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో జనత టీవీ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ , రహీం , జావీద్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# ఓరుగల్లు బీసీ పోరును విజయవంతం చేయాలి

**-తమ్మడ బోయిన అర్జున్**




**మిర్యాలగూడ ఆర్సి, 01ఫిబ్రవరి,తరంగాలు:**

నేడు (ఫిబ్రవరి 2)వరంగల్ పట్టణంలో జరిగే బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని తమ్మడ బోయిన అర్జున్ పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పూలే బీసీ భవనంలో తమ్మడ బోయిన అర్జున్ ఆధ్వర్యంలో బిసి రాజకీయ యుద్ధభేరి పోరుబాట పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా వెనక్కు నెట్టవేయబడ్డారని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ బీసీల హక్కుల కొరకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రాజ్యాంగపరంగా అమలు చేయాలని, దానితోపాటుగా బీసీ అట్రాసిటీ చట్టం,బీసీలలో వెనకబడిన వారికి భూ పంపిణీ తదితర అంశాలతో వరంగల్ పట్టణం నుండి ఫిబ్రవరి 2వ,తారీఖు నుండి పోరుబాట మొదలవుతుందని ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లాతో పాటుగా తెలంగాణ రాష్ట్రం పలు ప్రాంతాల నుండి బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున హాజరై ఈ పోరుబాటను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తమ్మడ బోయిన అర్జున్,కోల సైదులు,దాసరాజు జయరాజు,బంటు లక్ష్మీనారాయణ, లింగంపల్లి చిరంజీవి,బంటు సైదులు, కోల వెంకన్న,బంటు వెంకన్న,నక్క బిక్షం,బంటు చిన్నకట్ల లక్షణ్ బాబు, నక్క వెంకన్న,నక్కశంకర్, బంటు పృద్వి,నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం మహోన్నతమైనది

**-డా.రాజు,కస్తూరి ప్రభాకర్.**






**మిర్యాలగూడ ఆర్సి, 01ఫిబ్రవరి,తరంగాలు:**

ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నింటి కంటే భారత రాజ్యాంగం మహోన్నత మైనదని,ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని బాధ్యతగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజు,కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగం శాస్త్ర దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సెమినార్లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 51 ఏ(హెచ్) అనే ఆర్టికల్లో శాస్త్రీయ దృక్పథంపై స్పష్టముగా పేర్కొన్నబడిందని ముఖ్యంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన పెంచుకొని భవిష్యత్తులో భారతదేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకపోవాలని అన్నారు. సైన్స్ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. కొండల్ రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థుల చేత చదివించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి,జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి,జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గీతా కార్మికుని మృతి





**తరంగాలు /సంగెం**
తాటిచెట్టు పై విద్యుత్ షాక్ కు గురి కావడంతో గీతా గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామ సమీపంలో జరిగింది. ఆశాలపల్లి గ్రామానికి చెందిన పంతంగి రాజు వయస్సు (38) గ్రామ సమీపంలో బావిల కాడి కరెంటు లైన్ 11 కెవి కరెంటు తీగలు లైను తాటి చెట్టుకు కొంచెం దగ్గరగా ఉన్నదన్న విషయాన్ని మరిచి తాడిచెట్టు ఎక్కి మట్టలు కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తాటి చెట్టు పైనే మరణించినట్టు స్థానికులు చెపుతున్నారు. పంతంగి రాజు మృతదేహాన్ని ఎం జి ఎం తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని భార్య పంతంగి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## మోత్కూర్ మున్సిపల్ కమీషనర్ గా సతీష్ కుమార్

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీకి కమీషనర్ గా శనివారం రోజు భాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్. వీరు గతంలో సూర్యాపేట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ప్రమోషన్ లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీకి కమీషనర్ గా వచ్చారు. భాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## 'కాటమయ్య' కరుణించు..

**-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ వీడుకోలు**

**-శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే**



**కేసముద్రం, ఫిబ్రవరి 1(తరంగాలు):**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామములో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) కళ్యాణ మహోత్సవంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.బంధు మిత్రులు మరియు గ్రామస్తులు ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలకు అందరికీ కాటమయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్ ,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి దయాకర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షులు సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో అర్హులైన అందరికీ ఇంటి నివేషణ స్థలాలు మంజూరు చేస్తామన్న ఎమ్మెల్యే కుంభం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం మరియు మండలంలో అర్హులైన వారు అందరికీ ఇంటి నివేషణ స్థలాలు పట్టాలు మార్చిలో మంజూరు చేస్తాం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు.ఈనెల 5 వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అర్హులైన 4000 మందికి ఇంటి నివేషణ స్థలాలు భువనగిరి పట్టణంలో మరియు మండలంలో ఇవ్వాలని పట్టణ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం క్యాంపు కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించాలన్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతో ఫోన్లో మాట్లాడిన తదుపరి డిమాండ్ల పరిష్కారం చేసే వైపు పార్టీ కార్యాలయానికి రావాలని ఆహ్వానించారు. పార్టీ కార్యాలయంలోనే చర్చించి పరిష్కరించే వైపు ప్రయాణం చేయాలని శనివారం రోజు సిపిఐ పార్టీ కార్యాలయానికి మధ్యాహ్నం 12-30 నిమిషాలకు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యేని అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కామ్రేడ్ చింతల పెంటయ్య అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ




సభ్యులు ఏశాల అశోక్ సమావేశాన్ని ప్రారంభిస్తూ భువనగిరి పట్టణం మరియు మండలంలో ఉన్న 4000 మంది అర్హులైన వారు ఉన్నారని హన్మాపురం హుస్సేనాబాద్ మాస్కుంట చుట్టూ ప్రభుత్వ భూములు సరిపడా ఉన్నాయని ప్రభుత్వ నిధులతో భూములను కొనాల్సిన అవసరం లేదని సాఫీగా నిరుపేదలకు పట్టాలు ఇవ్వడానికి అనువుగా ఉన్నాయని ఎలాంటి అభ్యంతరాలు లేవని గత సంవత్సరం నుండి ఆందోళన నిర్వహిస్తున్న స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో అభివృద్ధి కోసం సరిపడా నిధులు తీసుకురావాలని పట్టణంలో టౌన్ హాలు నిర్మాణం చేయించాలని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చర్చించిన పిదప కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ నాయకులతో చర్చించిన తదుపరి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర వహించి నిజాం ప్రభుత్వాన్ని కూలదోసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో పూర్తి సహకారం అందజేసిందని ఆ కారణంగానే అధికారంలోకి వచ్చినామని అన్నారు.4000 మందికి మార్చిలో ఇంటి నివేషణ స్థలాలు ఇప్పించే దానికోసం తప్పక కృషి చేస్తానని హాజరైన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి రాములు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య పార్టీ కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య బద్దం వెంకటరెడ్డి ఎస్ కే అమీర్ కూరాకుల అబ్బులు నాగపురి యాదగిరి కోల మంజుల రేష్మ అస్మా బేగం జహంగీర్ చిక్క నరసయ్య ఎండి బాబా గుండెబోయిన స్వామి ఎస్కే షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భరోసా

**-తెలంగాణ ఉద్యమకారులకు అండగా నేనున్నాను... మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)**
తెలంగాణ ఉద్యమకారులకు నేనున్నాను అని భరోసా ఇచ్చారు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్. శనివారంనాడు తెలంగాణ ఉద్యమకారుడు శంతన్ రామరాజు ఎమ్మెల్యేను కలిసి ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంపై మాట్లాడారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఎందరో



విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గత ప్రభుత్వం నుండి చీదరింపులు, చీత్కారాలే ఎదురయ్యాయని విచారం వెలిబుచ్చారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన మానుకోట గడ్డ ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250గజాల స్థలంతో పాటు ప్రభుత్వ పథకాల్లో పెద్దపీట వేస్తామన్నారు. గత పదేళ్ళలో ఉద్యమకారులు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఉద్యమకారుకారులను గుర్తింపు వచ్చిన విషయాన్ని మరువరాదన్నారు. రాబోయే రోజుల్లో ఇందుకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేస్తామన్నారు. విలువైన సమయాన్ని, డబ్బును, ఆరోగ్యంతో పాటు ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో ఉద్యమకారులను, ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఉంటుందన్నారు.ఏ ఉద్యమకారుడూ ఆందోళన చెందొద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు..

# కమ్మ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)**
పట్టణ కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్ లో మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మొదటగా కొంపల్లి సొసైటీ అధ్యక్షురాలు శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం కమ్మ సంఘం కార్యదర్శి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు భరతమాత చిత్రపటానికి ముఖ్య అతిథి డాక్టర్ చంద్రశేఖర రావు పూలమాల వేశారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర కమ్మ సంఘం కార్యదర్శి జి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ కమ్మ సంఘం జిల్లాలో బలోపేతం కావాలని దీనికి రాష్ట్ర కమిటీ తరఫున మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు ఇక్కడ సంఘ భవనాన్ని ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలను చేయవలసిన అవసరం ఉందని సూచించారు సంఘ భవనానికి రాష్ట్ర కమిటీ తరఫున మా పూర్తి సహకారం ఉంటుందని తెలపడం జరిగింది మరో ముఖ్య అతిథి రాష్ట్ర కోశాధికారి కందపనేని రత్నాకరావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో గ్రామస్థాయిలో కమిటీలను వేసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు ప్రతి కమ్మ సోదరుడు విధిగా సభ్యత్వం తీసుకొని జిల్లా కమిటీ వారికి సహకరించాలని తెలపడం జరిగింది జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ కమ్మ సంఘంలో ఎంతోమంది పేదవారు ఉన్నారని వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు విద్యా వైద్య రంగంలో సంఘం తరఫున మునుముందు సహకారాలు అందించాలని తెలపడం జరిగింది జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి నామ సైదులు మాట్లాడుతూ కమ్మ చరిత్రను వివరంగా వివరించడం జరిగింది జిల్లాలో కమ్మ సంఘం





అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు గ్రామ మండల స్థాయి కమిటీలను వేసుకొని సంక్షేమ కార్యక్రమాలు చేయాలని సూచించారు ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని తీసుకొని సహకరించాలని కోరారు మండల స్థాయి గ్రామస్థాయి కమిటీలను వేసుకొని ముందుకు పోవాలని తెలపడం జరిగింది అనంతరం రాష్ట్ర కమిటీ సూచన మేరకు జిల్లా కమిటీని వేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అందరి సహాయ సహకారాలు కమిటీ వారికి ఎల్లవేళలా ఉండాలని సూచించారు నున్న రమణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి బలోపేతానికి నా వంతుగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇవ్వడం జరుగుతుందని పూర్తిగా సహకరిస్తానని విధిగా అందరూ సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ చంద్రశేఖర రావు,ముక్కా లక్ష్మణరావు, జిల్లా కమిటీ బాధ్యులు వంకాయలపాటి లెనిన్ బాబు, చల్లగుండ్ల రాజేష్, చిగురుపాటి ఉపేందర్,పాల్గొన్నారు సమావేశానంతరం ముఖ్య అతిథులకు మరియు తాజా ప్రజా ప్రతినిధులకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు సన్మానం చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో యార్లగడ్డ శేషగిరిరావు అల్లా వెంకటేశ్వర్లు పాపారావు బిక్షమయ్య మధు పి జనార్ధన్ నూతక్కి నరసింహారావు కోలేటి రవీందర్ రాయల నరేష్ రాయల వెంకట్ బాబు గణేష్ పాల్గొన్నారు

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# సొంత లాభాలకు ఉపాధ్యాయులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు

**-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**
**-తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే**



**కేసముద్రం, ఫిబ్రవరి 1, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ సందర్శించారు.పాఠశాలలో ఉన్న వంట గదులను పరిశీలించారు.వారికి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అంతే కాకుండా వారికి సరియైన విద్య,వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా విద్యార్థులకు ఇంకేమైనా ఇబ్బందులు ఎదురైతే నా దృష్టిని తీసుకురావాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులతో మరియు విద్యార్థుల కు సంభందించిన పలు విషయాలపై చర్చించి వారికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, సీనియర్ నాయకులు బండారి దయాకర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దైవకృప అనాధ పిల్లలకు 50 క్వింటాల బియ్యం





**-పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న....కిసాన్ పరివర్ సీఈవో డాక్టర్ వివేక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01 (తరంగాలు)**
మానుకోట జిల్లాలో దైవ కృపా అనాథ పిల్లలకు వారం రోజులు కింద మాట ఇచ్చారు. శనివారం తను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న డాక్టర్ వివేక్. పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తన వంతుగా 50 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా మూడు నెలలు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా



డాక్టర్ వివేక్ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలతో కలిసి భోజనం చేసి వారితో రెండు గంటలపాటు గడపడం జరిగింది. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా మీకు సహాయం చేసే గుణం నాకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటా..!. నేను బతికున్నంత కాలం అనాథ పిల్లలకు అండగా ఉంటా. ఈరోజు నుంచి మీరు నా కుటుంబ సభ్యులు, అదేవిధంగా ఉచిత టైలరింగ్ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వంతో మాట్లాడి, టైలరింగ్ నేర్చుకున్న వారితో ఆన్లైన్ చేపించి కుట్టుమిషన్లు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంత కష్టకాలంలోనైనా అనాధ పిల్లల్ని తక్కువ చేర్చుకొని సేవ చేస్తున్న బానోత్ లోకేష్ ని అభినందించి, శాలువాతో సన్మానించారు. దైవ కృప అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ ఆపదలో ఆపద్బాంధవుడు, జనహృదయనేత డాక్టర్ వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ని ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్న మహిళలు మరియు దైవ కృప అనాధ పిల్లల ఆశ్రమ వ్యవస్థాపకులు బానోతు లోకేష్ లు కలిసి సన్మానించారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వేల గొంతుల లక్ష డప్పుల వాల్పోస్టర్,కర పత్రాలు ఆవిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 26వ వార్డు మంద కొమురమ్మ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాదు వేల గొంతుల లక్ష డప్పుల వాల్ పోస్టర్స్ మరియు కరపత్రాలను పాటమ్మ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు,అనంతరం మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణలి అమలుకై లక్ష డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి ఊరికో ఒక బస్సు కుటుంబానికి డప్పులి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణలి చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉందంటూ ఇచ్చిన తీర్పు తో మాదిగ జాతి కుటుంబాలకు ఒక వెలుగునిచ్చిందనుకున్నాం, కాని కొన్ని శక్తులు ఎస్సీ వర్గీకరణ కాకుండా అడ్డుకోవడం వలన తెలంగాణ రాష్ట్రం వెనుకడుగు వేసింది, మన దండోరా ఉద్యమం 30 సంవత్సరాల పోరాటంలో భాగంగా ఎస్సీ వర్గీకరణలి అంతిమ దిశకు చేరుకోవడం వలన దానిని బలపరుచుకునే విధంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ భారీగా లక్షలాది మందితో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకన్న, విహెచ్పిఎస్ జిల్లా



అధ్యక్షులు ఎండి పాషా, ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, ఎంఎస్పి మహిళ అధికార ప్రతినిధి బోడ సుమిత్ర ఎంఎంఎస్ మహిళ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పులి సోమయ్య మాదిగ, నెల్లికుదురు మండల అధ్యక్షులు తుళ్ల వెంకన్న, కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, సిరోలు మండల ఇన్చార్జి కనకం బాబు, దంతాలపల్లి మండల నాయకులు మిడతపెల్లి సురేందర్,మధు దంతాల పెల్లి మండల అధ్యక్షులు లింగన్న, నెల్లికుదురు మండల నాయకులు దైద నరసయ్య, మహిళా జిల్లా నాయకురాలు గుంటుక రేణుక గుండెల సరిత, కోళ్ల చంద్రకళ, దైద వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు,

# కీ"శే"యిమ్మడి యశోద చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన..**
**-మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఇటీవల కాలంలో మృతిచెందిన కీ"శే"యిమ్మడి యశోద వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైల్వే అండర్ పాస్ నీ పరిశీలించిన ఎమ్మెల్యే





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (తరంగాలు)**
పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ కి సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జినీ రైల్వే ట్రాక్ మూడవ లైన్ కోసం దీనిని పూర్తిగా మూసివేశారు.దీంతో స్థానికుల ఇబ్బందులు రెట్టింపయ్యాయి. ఫలితంగా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటుచేసి ప్రజల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే దీనికి ప్రత్యామ్నాయంగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సిగ్నల్ కాలనీ లో ఉన్న రైల్వే అండర్ పాస్ నీ పరిశీలించి దీని ద్వారా కార్లు,బైకులు, రాకపోకలకు ఇబ్బందులు కాకుండా ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ప్రత్యేక చొరవతో అండర్ పాస్ కింద నుంచి రాకపోకలు కొనసాగే విధంగా తాత్కాలికంగా మార్గాన్ని ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ పీరయ్య, దండం వెంకన్న, అజయ్ సారధి, శాంతన్ రామరాజు,పద్మం ప్రవీణ్, కత్తుల రేణుక. సురేష్ నాయక్. జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు.



**మహేశ్వరం, ఫిబ్రవరి 1 (తరంగాలు)**
శనివారం మహేశ్వరం పట్టణకేంద్రంలో భక్త మార్కండేయుని జయంతి ని పురస్కరించుకొని మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు భీమనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహేశ్వరం పద్మశాలి కుటుంబ సభ్యులందరూ కలిసి భక్త మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శ్రీనివాస్, కోశాధికారి మునగపాటి ప్రవీణ్, బీమానపల్లి విజయ్ సూర్య, పులిపాటి రాజు, పులిపాటి లక్ష్మణ్, అలె రమేష్, గురుమూర్తి, శివ, శ్రీనివాస్, రాజేష్, నవీన్, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తరంగాలు దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01 (తరంగాలు)..**
తరంగాలు దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు తరంగాలు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా బ్యూరో రిపోర్టర్ అంబాల కుమార్, కేసముద్రం మండల రిపోర్టర్ మిట్ట గడుపుల మహేందర్, రిపోర్టర్ తక్కెలపల్లి శ్రీనివాస్ ,రిపోర్టర్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు పిచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొప్పుల హరిదీఫ్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామంలో పెద్దిటి పిచ్చయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కెహేచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, కొరటికల్ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, మండల సెక్రటరీ మామిడి శ్రీనివాస్ రెడ్డి,బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, తాజామాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,పన్నాల ఎల్లారెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎలిమినేటి గోపాల్, కుమ్మరికుంట్ల యాదగిరి, పెద్దిటి మాదవ రెడ్డి, బస్వ రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఘనంగా స్వాగతం పలికిన ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి .



**ఫిబ్రవరి 01(తరంగాలు): మెదక్.**
జిల్లా ఎస్పి కార్యాలయంలో పథకాలు సాదించిన క్రీడాకారులకు ఘనంగా సన్మాన సభ ఎస్పి ఉదయ్ కుమార్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లా పోలీసులు రికార్డు సృష్టించారు. ఈ క్రీడలో మెదక్ జిల్లా పోలీసులు ఏకంగా 8 పతకాలను సాధించారు. ఇందులో 1 బంగారు పతకంతో పాటు 2 రజితలు , 5 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. కానిస్టేబుల్ రాజాశేకర్ టేబల్ టెన్నిస్ డబుల్స్ లో బంగారు పథకం మరియు సింగిల్స్ లో కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు. మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ బ్యాట్మెంటన్ విభాగంలో ఒక రజిత పథకం మరియు ఒక కాంస్య పథకం గెలుపొందారు, కానిస్టేబుల్ రమేష్ , లాంగ్ టెన్నిస్ డబుల్స్ విబాగంలో రజిత పతకం మరియు సింగిల్స్ విబాగంలో కాంస్య పథకం గెలుపొందారనీ ,అదేవిధంగా రెజ్లింగ్ 70 కేజిల విభాగం లో కాంస్య పథకాన్ని సాధించారన్నారు .కానిస్టేబుల్ సంగ్రామ్ రెజ్లింగ్ 72 కేజిల విభాగంలో కాంస్య పథకాన్ని గెలుపొందారన్నారు.. ఈదేవిదంగా జాతీయ స్థాయి పోటీలో కూడా మంచి ప్రతిభను కనభరిచి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ పేరును మార్మోగించాలన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆధానపు ఎస్పి మహేందర్ మరియు జిల్లా సాయుద దళ డిఎస్పి రంగనాయక్ మరియు ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మరియు ఆర్ఐ శ్రీ శైలేందర్ మరియు ఆర్ఎస్ఐ నరేష్ క్రీడాకారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాటమయ్య బోనమెత్తిన సమ్మన్న...





**-శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపాన లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్...**

**-సమ్మయ్య గౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు**

**కేసముద్రం,ఫిబ్రవరి 1, (తరంగాలు)**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికిలి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి)గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,50,116 (యాభై వేల నూట పద హార్లు రూపాయలు ) రూపాయల భారీ విరాళం ఇటీవల అందజేశారు.గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరగా శు క్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండాలని ఆ కంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విరాళాధాత చిలువేరు సమయ గౌడను శాలువాతో సత్కరించి సన్మానించారు.అడిగిన వెంటనే స్పందించి భారీ విరాళం అందజేసినందుకు గాను గౌడ కులస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్,చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# తరంగాలు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కేసముద్రం,ఫిబ్రవరి 1, (తరంగాలు)**
తరంగాలు దినపత్రిక 2025 క్యాలెండర్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సమాజంలో వార్తాపత్రికల పాత్ర అమోఘమైనదని, ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండడమే కాకుండా అనేక సమస్యలను వెలికి తీయాలని అలాగే సమాజంలోని రుగ్మతను రూపుమాపడానికి పత్రికలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం తరంగాల దినపత్రిక ప్రతినిధి, మహేందర్ మిట్టగడుపుల అంబాల కుమారస్వామి రిపోర్టర్ మంద విక్రమ్, రిపోర్టర్ తక్కలపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, కళ్లెం శ్రీనివాస్, రాము,బాలు,శీను, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# అనంతరంలోని గవర్నమెంట్ మోడల్ స్కూల్ సందర్శన

**-రెండు సంవత్సరాలలో ఆదర్శ పాఠశాల అంటే ఇలా ఉండాలి అనే విధంగా తయారు చేస్తా..!కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్....!!**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01 (తరంగాలు)**
మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతరం శివారు మోడల్ స్కూల్ ను సందర్శించిన కిసాన్ పరివార్ సీ.ఈ.వో డాక్టర్ వివేక్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు తో కలిసి క్లాస్ రూమ్ లను పరిశీలించారు. స్కూల్లో ఉన్న సమస్య లను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కిసాన్ పరివార్ సి ఈ ఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు పౌరులు అని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు కోరడం జరిగింది. విద్యార్థుల క్రీడల కోసం గ్రౌండ్ ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన హారికా అనే అమ్మాయి కి డైట్ చార్జీల నిమిత్తం 18 వేల రూపాయలు నేరుగా ఇవ్వడం జరిగింది. మిగిలిన 18 వేలు రానున్న 6 నెలలో ఇస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలలో తెలంగాణ మోడల్ స్కూలుని రోల్ మోడల్ గా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హారిక అనే అమ్మాయి మాట్లాడుతూ మీరు చేసిన సహాయానికి ధన్యవాదాలు సర్, మిమ్మల్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను, మీరు చేసిన సహాయం నేను భవిష్యత్తులో ఎదగడానికి స్ఫూర్తినిచ్చారు. మీరు ఇచ్చిన సహాయం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మా గురువుల ప్రేమని రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో నిలబెట్టి వారికి మంచి పేరు తెచ్చి పెడతాను అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.ఉపేందర్ రావు, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ గొడుగు శ్రీను, కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్లు శివవర్మ నాయక్, విష్ణు నాయక్,



వెంకన్న, గణేష్ రవి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వై.రాధా, ఒకేషనల్ ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగానీ నిర్వీర్యం చేసి,డిల్లీ,బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

-కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న నాగేశ్వరరావు

-ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 1(తరంగాలు) ఖమ్మం :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలు మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ,బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు, తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ, మోడీ ప్రవేశపేట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న. నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి,వైద్య రంగానికి,ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని, యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, కార్పొరేట్ పెట్టుబడులను పెట్టే విధంగా రూపకల్పన చేశారని,బడ్జెట్ లో ముఖ్యంగా నిత్యవసర,పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి పేద ప్రజలపై తీవ్ర భారాలను మోప్పరని,బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం త్వరలో జరగబోవే డిల్లీ,బీహార్ ఎన్నికలలో బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి ఎన్నికలలో దొడ్డి దారిలో గెలవాలని పెట్టిన బడ్జెట్ లాగా ఉందని,బీజేపీ,యన్.డి.ఏ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ నిధులు కేటాయించారని, తెలంగాణకు తీవ్ర అధిక నిధులు కేటాయించలేదని అన్నారు.బడ్జెట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అనేక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కానీ,యూనివర్సిటీ ఏర్పాటుకు కానీ, భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ కి,ప్రాజెక్టుల, పరిశ్రమల స్థాపనకు కానీ అసలు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.వెంటనే కేంద్ర బడ్జెట్ నీ సవరించాలని లేనియెడల దేశ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం.వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని.రమేష్,యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు.సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్, దొంగల. తిరుపతిరావు షేక్. మీరా, పిన్నిటీ.రమ్య, తాళ్లపల్లి.కృష్ణ,సుధాకర్,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్,వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా,అర్బన్ మండల కార్యదర్శి బత్తుల.ఉపేందర్, జిల్లా నాయకులు నైమునిస.బేగం, అమరావతి, కుమారి,చింతల.రమేష్,టీ.ప్రవీణ్,సదానందం, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తిమ్మంపేట పాఠశాల విధ్యార్థులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 01,(తరంగాలు):**
శుక్రవారం రోజున జనగామ జిల్లా లో ప్రిస్టెన్ కాలేజ్ లో జరిగిన సాఫ్ట్ బాల్ సెలక్షన్ లో తిమ్మంపేట పాఠశాల విధ్యార్థులు లకావత్ దీపికా ,బుల్లే స్పందన అలాగే రాష్ట్ర స్థాయి లో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లోని మినీ స్టేడియంలో రేపు 02.02.2025జరిగే పోటీలలో పాల్గొననున్నారు. విధ్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు.శారోన్, పీడీ హరిత అభినందించారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా బృందం వెంకటేశ్వర్లు ,కృష్ణ మోహన్గారు ,లక్ష్మీ ప్రసన్న ,ఉదయశ్రీ ,జ్యోతి, శిరీష, మాల్యా , మధుకర్ , మహేందర్ ,హరిప్రసాద్ ,జహీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు అభినందించారు

## పంట నమోదు సమగ్రంగా ఉండాలి

-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

-డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 1(తరంగాలు) ఖమ్మం :**
పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు.రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామస్థాయిలో,క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు.అనంతరం రైతులు సాగు చేసిన పెసర,మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్,ప్రత్యూష,ఏఈవో శిరిణ్మయి,రైతులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

-జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తరంగాలు):**
బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం పోస్ట్మెట్రిక్ బాలికల ఎస్టి హాస్టల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, వెల్ఫేర్ ఆఫీసర్ తార తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్ట రాగమయిపై సండ్రం వెంకట వీరయ్య అనుచిత వ్యాఖ్యలు

-అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 1(తరంగాలు) ఖమ్మం :**
సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీర య్య ఎమ్మెల్యే రాఘమయి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తల్లాడ లోని జరిగిన విలేకరుల సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ....మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పైన అనుచిత వ్యాఖ్యలను తల్లాడ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించడం జరిగినది.ఏది ఏమైనా అక్రమ సంపాదనలో సండ్ర వెంకటయ్య ని ఎవరు మించలేరు.ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా దండుకున్నారు. అని మేము ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడున్న ఎమ్మెల్యే డి ఎం ఎఫ్ టి నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి వాటిని తిరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నారు. కానీ బిఆర్ ఎస్ హయాంలో నిధులను డైరెక్ట్ గా ఎమ్మెల్యే ఎకౌంట్లో తరలించుకున్నారు. అలాంటి మీరు ఇప్పుడు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. మరొకసారి మీరు ఇలా అడ్డగోలుగా మాట్లాడితే సత్తుపల్లి ప్రజలు మిమ్మల్ని ఊరుకోరు. ఇలా మరోసారి జరిగితే కాంగ్రెస్ పార్టీ ప్రజలు కార్యకర్తలు మిమ్మల్ని తరిమి కొడతారు. ఇలా అడ్డగోలుగా చేసినందుకే మిమ్మల్ని ఇంటికి పంపించారు. దయచేసి ఇది గుర్తుంచుకోండి. ఈసారి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి మీద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ మీద అవాహకులు చవాకుల పేలితే ఊరుకోలేదు లేదని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, యూత్ జనరల్ సెక్రెటరీ రవీంద్ర, మొక్క బసవయ్య,రత్తయ్య,షేక్ జమాల్,బుజ్జి బాబు,కాపా మహేష్,పోలపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరటీకల్ జడ్పీహైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటీకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈదినోత్సవంలో ప్రధానోపాధ్యాయులు గా శివచరణ్ ,కలెక్టర్ గా గాయత్రి ,ఎంపీగా స్వామి,ఎమ్మెల్యేగా మనోజ్,డిఈఓగా మల్లికార్జున్,జడ్పీ చైర్మన్గా మత్స్యగిరి,ఎంపిపిగా గౌతం,జడ్పీటీసీగా చరణ్,ఎంఈఓగా కీర్తన,ఎస్సైగా సహస్ర, సర్పంచ్ గా దుర్గాప్రసాద్ , అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా స్పందనలు వివిధ పాత్రలలో ఒక్క రోజు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి.వెంకన్న , ఉపాధ్యాయులు స్వామి ,రవి , వర ప్రసాద్ ,శ్రీనివాస చారి, అనురాధ , వెంకటేశంలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెసు మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేటి సామాన్యుడు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు . మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ప్రతి జర్నలిస్ట్ కి అండగా ఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్ధులు గౌడ్ , హనుమంతు,వెంకటేశ్వర్లు , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , నేటి సామాన్యుడు దిన పత్రిక ప్రతినిధులు నజీర్ ఖాన్ , గుర్రం మల్లేష్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# బిజినెస్

## విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఇలా నిర్మలమ్మ బడ్జెట్ రిలీఫ్..!



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళుతున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళుతున్న భారతీయ విద్యార్థులకు నిర్మలా సీతారామన్ పన్నుల్లో రాయితీ కల్పించారు. విదేశీ చెల్లింపుల మీద టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్)ను సవరించారు. సవరించిన టీసీఎస్ ప్రభావం విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులపై ఎలా ఉంటుందో తెలుసుకుందామా..!

### విదేశీ చెల్లింపులపై రివైజ్డ్ టీసీఎస్ రేట్స్ ఇలా..

విదేశీ విద్యాభ్యాసం కోసం గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థలు, ధృవీకృత చారిటబుల్ సంస్థల నుంచి తీసుకున్న విద్యా రుణాలకు ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ వర్తిస్తుంది.

- రూ.7 లక్షల వరకూ విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- రూ.7 లక్షలపై చిలుకు విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- విద్యాయేతర అవసరాల కోసం / 80ఈ సెక్షన్ కిందకు రాని సంస్థ నుంచి తీసుకున్న విద్యారుణం రూ.7 లక్షలు దాటితే 5 శాతం టీసీఎస్ వర్తిస్తుంది.
- ఆదాయం పన్ను చట్టం 206సీ (ఐజీ) సెక్షన్ కింద ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యార్థి రూ. 7 లక్షల వరకూ తీసుకున్న రుణంపై ఆథరైజ్డ్ డీలర్లు తప్పనిసరిగా 0.5శాతం టీసీఎస్ వసూలు చేస్తారు. ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ కింద విద్యార్థులు తీసుకునే విద్యా రుణం రూ.7 లక్షలు దాటితే 0.5 శాతం టీసీఎస్ చెల్లించాల్సి ఉంటుంది.

టీసీఎస్ రేట్ల తగ్గింపుతో విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు, వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. విదేశీ ఉన్నత విద్యాభ్యాసం సులభతరం అవుతుంది. భారతీయ విద్యార్థుల విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్య విభాగాలను బలోపేతం చేయాలని కేంద్ర బడ్జెట్ (2025-26)లో నిర్దేశించారు.

## ఎయిర్ ఇండియాకు భారీ షాక్..

**-రూ.30 లక్షల పెనాల్టీ విధించిన డీజీసీఏ..!**




టాటా సన్స్ గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిర్ ఇండియాపై పౌర విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ రూ.30లక్షల పెనాల్టీ విధించింది. రెగ్యులేటరీ నిబంధనలను పూర్తి చేయకుండానే ఒక పైలట్‌ను విమానం నడిపేందుకు ఎయిర్ ఇండియా అనుమతించిందని డీజీసీఏ విచారణలో తేలింది. గతేడాది జూలై ఏడో తేదీన ఒక పైలట్ తప్పనిసరిగా పాటించాల్సిన రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించి మూడు విమానాల టేకాఫ్, లాండిగ్ చేశాడని డీజీసీఏ పేర్కొంది. ఇది సివిల్ ఏవియేషన్ రిక్వైర్మెంట్ నిబంధనలు- పేరా 3ని ఉల్లంఘిచడమేనని స్పష్టం చేసింది.ఈ విషయమై గత నెల 13న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు ఎయిర్ ఇండియా ఇచ్చిన జవాబు సంతృప్తికరంగా లేదని డీజీసీఏ తెలిపింది. ఇక ఎయిర్ ఇండియా యాజమాన్యం సీఏఈ విండో వస్తున్న పలు అలర్ట్‌లను పట్టించుకోవడం లేదని డీజీసీఏ తన ఆదేశాల్లో పేర్కొంది. దీంతో ఎయిర్ క్రాఫ్ట్ రూల్స్ 1937లోని 162వ నిబంధన కింద ఎయిర్ ఇండియాపై రూ.30 లక్షల పెనాల్టీ విధిస్తున్నట్లు తెలిపింది.

## జనవరి జీఎస్‌టీ వసూళ్లలో 12.3 శాతం గ్రోత్..!




తేడాదితో పోలిస్తే జనవరిలో జీఎస్టీ వసూళ్లు 12.3 శాతం వృద్ధి చెంది రూ.1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. పండుగల సీజన్ తర్వాత వాడకం నెమ్మదించడంతో 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్ల వద్ద నిలిచాయి. 2024 నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 8.5 శాతం పెరిగినా, డిసెంబర్‌లో నెమ్మదించాయి.ఇక మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.36,100 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.44,900 కోట్లు, ఐజీఎస్టీ వసూళ్లు రూ.1.01 లక్షల కోట్లు, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.13,400 కోట్లు నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్ల రూపంలో ఆదాయం 11 శాతం వృద్ధి చెంది రూ.11.78 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌కు సమర్పించిన బడ్జెట్‌లో తెలిపింది.

## గంభీర్ స్ట్రాటజీని తప్పుపట్టిన పీటర్సన్

**-ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని సూచన**



టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ అమలు చేస్తున్న ఒక స్ట్రాటజీని ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ తప్పుపట్టాడు. అలా చేయడం సరికాదని విమర్శించాడు. ముఖ్యంగా మూడో టీ20లో టీమిండియా ఓటమికి పరోక్షంగా ఆ స్ట్రాటజీ కారణమైందని తెలిపాడు. ఆ స్ట్రాటజీ ఏంటో కాదు.. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్.. మూడో టీ20లో ఈ పద్ధతితోనే ఇండియా భంగపాటుకు గురైందని ఇప్పటికే పలువురు మాజీలు విమర్శించాడు. తాజాగా పీటర్సన్ కూడా అందులో చేరాడు. ఓపెనర్లుగా వస్తున్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లు ఒకరు కుడిచేతి వాటం కాగా, మరొకరు ఎడమ చేతివాటం కలిగిన బ్యాటర్లు. అయితే వీరిలో ఎవరు ఔటైతే వారి ప్లేసులో అదే చేతి వాటం కలిగిన బ్యాటర్లు బరిలోకి దిగాలన్నది ఈ రూల్. ఈ కారణంగానే నెం.3లో ఎవరు ఆడాలన్న అంశంపై పీటముడి పడుతోంది. రెండో టీ20లో అజేయ ఫిఫ్టీతో జట్టును గెలిపించిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మను మూడో టీ20లో అదే స్థానంలో బ్యాటింగ్ కు పంపలేదు. అతనికి బదులుగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను పంపించారు. అయితే అతను త్వరగానే వెనుదిరిగాడు. అలా, ఒక్కో బ్యాటర్ అవుతున్న కోద్ది, అదే చేతివాటం గల బ్యాటర్లు క్రీజులోకి రావడాన్ని తప్పుపట్టాడు. ఈక్రమంలో స్పెషలిస్టు బ్యాటర్ అయిన ధ్రువ్ జురెల్ నెం.8లో బ్యాటింగ్ కు దిగాల్సి వచ్చింది. అతని కంటే ముందు బ్యాటింగ్ కు దిగిన ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ బంతులు వేస్ట్ చేశారు. దీంతో భారత్ ఓటమిపాలైంది. నిజానికి ధ్రువ్ కాస్త ముందు దిగితే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు చర్చించుకుంటున్నారు. ధ్రువ్ లాంటి స్పెషలిస్టు బ్యాటర్ ను నెం.8లో ఆడించడం ఏంటో తనకు అర్థం కాలేదని, ఇలా లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం బ్యాటింగ్ ఆర్డర్ ను దెబ్బతీసుకునడం సరికాదని పీటర్సన్ పేర్కొన్నాడు. ఇక తరచూ జట్టులో బ్యాటింగ్ స్థానాలను మార్చకూడదని, ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని పీటర్సన్ సూచించాడు. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం జట్టు బ్యాటింగ్ ఆర్డర్ ను అస్థిరపరచడం కరెక్టు కాదని, నాణ్యమైన బ్యాటర్లకు ఎక్కువ బంతులు ఆడే అవకాశం కల్పించాలని సూచించాడు. ఇక శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో భారత టీమ్ మేనేజ్మెంట్ ఇలాంటి ప్రయోగాలకు పోలేదు. అవసరానికి తగిన విధంగా వ్యవహరించి మంచి ఫలితాన్ని రాబట్టింది. ఈ టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో నెగ్గిన ఇండియా, 3-1తో సిరీస్ ను కైవసం చేసుకుంది

# స్పోర్ట్స్

## హార్దిక్ పాండ్య టీ20ల్లో 1500 పరుగుల పరుగులు




భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది.

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు


**-కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు**

**-పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ**




టీమ్ఇండియాపై వీలు చిక్కినప్పుడల్లా సెటైర్లు వేస్తుంటారు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ. సందర్భం ఏదైనా సరే ఆయన దాన్ని భారత్‌తో ముడిపెట్టి మాట్లాడుతుంటారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి రెడీ అవుతాయన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన, ఆ సమయంలోనూ భారత్‌పై తనకున్న ఆక్రోశాన్ని బయపెట్టారు. "బయట నుంచి కామెంట్లు చేసే కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా పూర్తి కాలేదని, పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందంటూ బోర్డర్‌కు అవతలి నుంచి కూడా చాలా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా నేను మీకు హామీ ఇస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా మేము గ్రాండ్?గానే నిర్వహిస్తాం. మేం చేసే ఈ ఏర్పాట్ల గురించి ఎన్ని కామెంట్లు వచ్చినా సరే అస్సలు వెనకడుగు వేయం. రాత్రింబవళు పీసీబీ అధికారులు దీని కోసం ఎంతగానో కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు మేము సంసిద్ధమవుతున్నాం. వారి సేఫ్టీకి మేము బాధ్యత వహిస్తాం. టోర్నీ నిర్వహణకు మా నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని నక్వీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు నక్వీ తెలిపారు. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్లతో ఫొటోషూట్‌లు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఉండవని, కొన్ని జట్ల ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓపెనింగ్ సెరిమనీకి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు కొందరు అధికారులకు ఆహ్వానం పంపిస్తామని అన్నారు. ఆతిథ్యదేశంగా అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత్ ప్రతినిధులను ఈ వేడుకకు పిలవనున్నట్లు తెలిపారు.

MOVIES TIME
ఆదివారం 2 ,ఫిబ్రవరి 2025
తరంగాలు
Tharangalu Daily News Paper




# శ్రీలీల డేట్స్ ఖాళీ లేవట..

## – రవితేజ మాస్ జాతర షూట్ పరిస్థితేంటో మరి..?

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల . లీడింగ్ హీరోలతో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్న ఈ భామ చేస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి రవితేజ 75 . టాలీవుడ్ యాక్టర్ రవితేజ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ మాస్ జాతర టైటిల్‌తో వస్తోంది.రవితేజ గాయం నుంచి కోలుకోవడంతో తిరిగి షూట్‌లో పాల్గొంటున్నాడు. అయితే చిత్రయూనిట్‌ను ఓ విషయం కలవరపెడుతోందట. శ్రీలీల డేట్స్ సర్దుబాటు చేసుకోలేక కొంచెం డైలామాలో పడిపోయిందన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో మాస్ జాతర షెడ్యూల్‌కు టైం కేటాయించే పరిస్థితిలో లేదట.ఈ నేపథ్యంలో శ్రీలీలకు సంబంధించిన చాలా సన్నివేశాలు పెండింగ్‌లో ఉండిపోవడంతో.. మాస్ జాతర చిత్రీకరణ ఆలస్యమవుతోందని ఇన్‌సైడ్ టాక్. బాలీవుడ్ డెబ్యూ తోపాటు 2025 క్యాలెండర్ ఇయర్‌తో బిజీగా షెడ్యూల్ పెట్టుకుంది శ్రీలీల. మరి డేట్స్ సర్దుబాటు చేసుకుని మాస్ జాతర షూట్‌కు టైం ఇస్తుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నుడు. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం



# 'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా..

## -మళ్లీ ఎప్పుడంటే.?


నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా నేడు ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

# ఆ స్టార్ హీరోకు కూతురిగా, ప్రేయసిగా నటించిన కీర్తి సురేష్..

## అలా పిలవద్దని చెప్పాడట..



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మహానటి సినిమాతు ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. చిన్నప్పుడు ఓ స్టార్ హీరోకు కూతురిగా నటించింది.ఆ తర్వాత కొన్నాళ్లకు అతడికే ప్రేయసిగా కనిపించింది. అగ్ర కథానాయికగా బిజీగా ఉన్న సమయంలో ఆ స్టార్ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవద్దని చెప్పారట. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. అతడే మలయాళీ నటుడు దిలీప్. 2002లో దిలీప్ హీరోగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేష్. ఆ తర్వాత కొన్నాళ్లకు 2014లో వచ్చిన రింగ్ మాస్టర్ సినిమాలో దిలీప్ ప్రేయసిగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది.దిలీప్ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదని.. చిన్నప్పటి నుంచి అతడిని చూస్తూనే ఉన్నానని.. అతడేమి మారలేదని.. ఇప్పటికీ అలాగే ఉన్నాడని తెలిపింది. రింగ్ మాస్టర్ మూవీలో తనే తన గర్ల్ ఫ్రెండ్ అని తెలియగానే పిలిచి మరీ ఓ మాట చెప్పారట. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి.. ఇప్పుడు అలా పిలవద్దు.. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమని చెప్పారట. దీంతో సరే చేట్ట అని పిలిచినట్లు గుర్తు చేసుకుంది.



# తంగలాన్'కి అరుదైన అవకాశం.

## – అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ . కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది.తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**